# అతిథి సత్కారం

రచన: సత్యమూర్తి

గోదావరీనదీతీరాన కొత్త లంక అనే ఒక చిన్నగ్రామం ఉండేది. ఆ గ్రామంలో రామన్న, శివన్న అనే యిరువురు సోదరు లుండే వారు. వారు పాపభీతికలవారు, దైవ భక్తి పరాయణులు రోజెల్లా పని చేసి వచ్చిన కూలిమీద బ్రతికే వారు. అయినప్పటికీ ఉన్నదాని లోనే ప్రతిరోజూ ఎవరికో ఒకరికి భోజనంపెట్టనిదే వారు భుజించేవారు కారు బీదవారయినా, గుణంలో గొప్పవారు కాబట్టి ఆ గ్రామస్థులు వారిని గౌరవంతో చూస్తుండే వారు

ఒకనాడు ముసురుపట్టి వర్షం కుండపోతగా కురుస్తున్నది ఆనాడు తమతో భోజనం చెయ్యటానికి ఎవరు కనిపిస్తారా అని వెతుక్కుంటూ ఆ వానలోనే ఇద్దరూ బయలుదేరారు. ఊరి పొలిమేర దగ్గర వారికి ఒక మఱ్ఱిచెట్టుక్రింద ఒక ముదుసలి గజగజ వణికిపోతూ కనిపించాడు వా రతనిని యింటికి తీసుకొనివెళ్ళి పొడిబట్టలిచ్చి, సంతుష్టిగా భోజనం పెట్టారు "ఎన్ని ధనరాసులిచ్చినా, దీనికి తోడు గాదు బాబూ!" అంటూ ఆ ముదుసలి వారిని కొనియాడుతూ ఆ రాత్రికి అక్కడే పరున్నాడు.

ఆరాత్రి రామన్నకు ఒక కల వచ్చింది "రామన్నా! నీవు మీ ఊరికి తూర్పునఉన్న మఱ్ఱిచెట్టు తొఱ్ఱగుండా తూర్పుదిక్కుకే వెళ్ళు· అక్కడ నీకు ఒక పాడుబడినగుడిలో ఒక బంగారుగిన్నె దొరుకుతుంది తెచ్చుకో!" అని ఎవరో చెప్పారు. శివన్నకుకూడా అలాంటి కలే వచ్చింది అయితే అతనిని ఆ చెట్టు తొఱ్ఱలో పశ్చిమంగా వెళ్ళమని చెప్పారు

తెల్లవారింది ఆ ముదుసలి అతిథి "వెళ్ళొస్తాను బాబూ!" అని చెప్పి వెళ్ళిపోయాడు. వారిద్దరూ గొడ్డళ్ళు బుజానవేసుకొని వెళ్ళి మఱ్ఱిచెట్టు తొఱ్ఱవద్దకు చేరుకున్నారు. రామన్న ముందు తొఱ్ఱలో దిగి తూర్పుకు వెళ్ళాడు. అలా వెళ్ళగా రామన్నకు ఒక పాడుపడిన దేవళం కనిపించింది వెతకగా వెతకగా అతనికి అక్కడ ఒక బంగారుగిన్నె దొరికింది. దాన్ని తీసుకొని రామన్న తిరుగుముఖం పట్టాడు.

రామన్న తరువాత చెట్టు తొఱ్ఱలోదూరిన శివన్న పశ్చిమాభిముఖంగా ప్రయాణం చేశాడు కొంతసేపటికి అతనికి ఒక పెద్ద సొరంగం కనిపించింది అందులో శివన్నకు ఒక వెండిగిన్నె దొరికింది. పైకివచ్చి శివన్న రామన్నను కలుసుకున్నాడు తమ తమ ప్రయాణ విశేషాలు చెప్పుకుంటూ ఇద్దరూ ఇంటికి చేరారు




చర్మపు బాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనిగా త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, చెంటిపులు, తామర, కాళ్ళపగుళ్ళు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చుటంలో అద్భుతంగా పనిచేస్తుంది

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధి చెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"




తయారీదార్లు

ది సౌత్ ఇండియన్
మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికింద్రాబాద్
బరంపురం (గంజాం), బొంబాయి

ఆనాటిరాత్రి కలలో మళ్ళా ఎవరో కనిపించి, ఆ బంగారుగిన్నె ఎందరికైనా పంచభక్ష్య పరమాన్నాలు అందిస్తుందని, వెండిగిన్నె ముచ్చటగొలిపే కథలు చెపుతుందని చెప్పారు. కష్టించి సంపాదించవలసిన పనిలేదుకనుక. ఎందరు వచ్చినా వారు పంచభక్ష్య పరమాన్నాలు పెడుతూఉండేవారు. కాని వారిద్దరూ కాయకష్టం మాత్రం మానలేదు. అలా సంపాదించినడబ్బు వారు కూడబెట్టి, ఏదయినా ధర్మకార్యం చెయ్యాలని అనుకున్నారు.

ఒకనాడు సూరన్న అనేవాడు వారియింటికి భోజనానికి వచ్చాడు. భోజనాలవద్ద ఆ గిన్నెల మాహాత్మ్యం తెలుసుకున్నాడతడు. అర్ధరాత్రివేళ లేచి సూరన్న ఆ రెండు గిన్నెలూ, ధనమూ చేతబట్టుకుని పారిపోయినాడు.

తెల్లవారి చూచేసరికి గిన్నెలు, ధనమూ కనిపించలేదు. సూరన్న దొంగతనం చేసిఉంటాడని వారు గ్రహించారు కాని విచారించలేదు. అవి ఎలా వచ్చినాయో, అలాగే పోయినాయని అనుకున్నారు. నిశ్చింతగా యథాప్రకారం కూలిడబ్బులలోనే పొట్టపోసుకుంటూ ఏ ఒక్కరికో మాత్రమే ఆతిథ్యంఇస్తూ కాలం గడపటం మొదలుపెట్టారు.

ఆ ధనాన్ని గిన్నెలని అపహరించిన సూరన్న యింటికి వెళ్ళి,మూట విప్పి చూసుకున్నాడు. ఏముంది? గిన్నెలు రెండూ మట్టిబొచ్చెలయి ఉన్నాయి. ధనమంతా చిల్లపెంకులైపోయింది. తన తప్పిదానికి చింతించి అతడు ఆ మూటపట్టుకొని తిరిగి వారి యిల్లు చేరుకున్నాడు. రామన్న శివన్న ఎప్పటిప్రేమతో వానికి స్వాగతంఇచ్చారు. సూరన్న వారి కాళ్ళపై బడి క్షమించమని కోరాడు. ఆనాటినుండి అతడుగూడ దైవభక్తుడైనాడు. తాను న్యాయంగా సంపాదించి, వచ్చిందాంట్లోనే తాను తిని మరొకరికి పెడుతుండేవాడు.

అతడు తెచ్చిన గిన్నెలు, ధనం సోదరులవద్దకి రాగానే నిజరూపం పొందినాయి. సోదరు లిరువురూ చనిపోయేముందు ఆ గిన్నెలను సూరన్నకు ఇచ్చివేశారు. వారు తమధనంతో శివాలయం, రామాలయం నిర్మించారు.

ఇప్పటికీ ఆ గ్రామంలో ఆ రెండు దేవళాలవద్ద వారు చనిపోయిన రోజున సంబరాలుజరిపి, ఆ కథ చెప్పుకుంటుంటారు.

★



ట్రాఫిక్ పోలీసు —ఫొటో: సి. ఎన్. పార్థసారథి, కడప.